News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :90 | ఖమ్మం | శుక్రవారం, మే 15, 2026 | CK NEWS | పేజీలు : 08


Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ మూడో దశ





- మే 30 నుంచే అమలు : ఈసీ
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ఎస్ఐఆర్
- మే 30 నుంచి దశలవారీగా చేపట్టనున్న ప్రక్రియ
- మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాల పరిశీలన

## నీట్ క్వశ్చన్ పేపర్‌కు రూ.5 లక్షలు విద్యార్థులతో నిందితుల డీల్!?




- నీట్-యూజీ 2026 పేపర్ లీక్ కేసును విచారిస్తున్న కొద్దీ సంచలన విషయాలు బయటకు
- స్థానికంగా డాక్టర్‌గా చలామణి అవుతోన్న శుభం, ఒక్క రోజు కూడా వైద్యకళాశాలకు వెళ్లకపోవడం గమనార్హం



## మరింత పెరగనున్న ఎండల తీవ్రత

- రేపటి నుంచి ఆ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ
- తెలంగాణలో ఎల్లుండి నుంచి మరింత పెరగనున్న ఎండలు
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం అధికంగా ఉంటుందన్న ఐఎండీ
- గత రెండు మూడు రోజులుగా బంగాళాఖాతంలో గుర్తించదగ్గ అల్పపీడనం
- దీనికి అనుసంధానంగా రాష్ట్ర సరిహద్దుల్లో ద్రోణి ప్రభావం




## ఇంటర్ విద్యలో సమూల మార్పులు

- ఫస్ట్ ఇయర్‌లో ప్రాక్టికల్స్ సహా కీలక మార్పులు ఇవే
- ఇంటర్మీడియట్ విద్యలో మార్పులు
- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలో ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్
- గణితంలో 75కు బదులు 60 మార్కులకు ఫైనల్ పరీక్షలు
- ఫస్టియర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులకు ప్రాక్టికల్స్

# మోదీ పొదుపు మంత్రం

**వాహన కాన్వాయ్‌ను తగ్గించుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి**





- చమురు వినియోగంపై పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపు
- ఆ దిశగా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్యలు
- తన వాహన కాన్వాయ్‌ను కూడా తగ్గించాలని అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్

చమురు పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక ముందడుగు వేసినట్లు తెలుస్తోంది. ఆయన తన కాన్వాయ్‌లోని వాహనాలను అవసరాన్ని బట్టి తగ్గించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగా ఇంటిలిజెన్స్ ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. అయితే - మిగతా2లో


## కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి

నీట్ పేపర్ లీక్‌పై సీఎం రేవంత్‌రెడ్డి రియాక్షన్


వ్యవస్థ వైఫల్యాలతో అమాయక విద్యార్థులు నష్టపోకూడదు

పోటీ పరీక్షలు అవకాశాలకు మార్గం కావాలి గానీ భయానికి కాదు

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు



- మే 29లోపు లిఖితపూర్వక వాదనలకు అనుమతి
- అయ్యప్ప ఆలయంలో మహిళలపై వివక్ష అంశంపై ముగిసిన వాదనలు
- మే 29లోపు లిఖితపూర్వక వాదనలు సమర్పించవచ్చన్న సుప్రీంకోర్టు



## సంక్షోభాల నివారణలో బ్రిక్స్ నిర్మాణాత్మక పాత్ర

- ఉగ్రవాదంపై కనికరం అస్సలొద్దు: ఎస్ జైశంకర్
- ప్రపంచ స్వరూపం మారుతున్న వేళ బ్రిక్స్ సమావేశానికి ప్రాధాన్యం
- కొత్త సవాళ్లతో అనేక దేశాల ఆందోళన.. సైనిక ఘర్షణలకు బదులు శాంతి చర్చలకు ప్రాధాన్యమివ్వాలి
- బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సదస్సులో ఎస్ జైశంకర్ స్వాగతోపన్యాసం

### ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్‌కు

## ఏసీబీ కోర్టు సమన్లు

- జులై 31న విచారణకు హాజరవ్వాలని కేటీఆర్‌కు సమన్లు
- ఫార్ములా ఈ-కారు కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు
- కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డికి ఏసీబీ కోర్టు సమన్లు
- జులై 31న విచారణకు హాజరు కావాలని ఏసీబీ కోర్టు ఆదేశం



హైదరాబాద్

ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. జులై 31న విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఫార్ములా ఈ కారు కేసులో ఏసీబీ ఛార్జిషీటు వేసింది. ఏ1- కేటీఆర్, ఏ2- అర్వింద్‌కుమార్, ఏ3- బీఎల్ఎన్‌రెడ్డి, ఏ4- కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరావు, ఏ5గా ఎఫ్ఈఓ సంస్థను - మిగతా2లో



## రాహుల్ గాంధీ ఆదాయం, విదేశీ పర్యటనల ఖర్చుల్లో వ్యత్యాసం ఉంది

- ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్
- గత 22 ఏళ్లలో రాహుల్ గాంధీ 54 విదేశీ ట్రిప్పులు
- ఈ పర్యటనల మొత్తం ఖర్చు రూ.60 కోట్లు
- ఆస్తుల విలువ రూ. 20.39 కోట్లే
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర







## కేరళ ముఖ్యమంత్రిగా సతీశన్

11 రోజుల తర్వాత వీడిన సస్పెన్స్

కేరళ సీఎల్పీ నేతగా సతీశన్‌ను ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం

11 రోజుల మథనం తర్వాత సీఎం పేరు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం

# మరింత పెరగనున్న ఎండల తీవ్రత



రాష్ట్రంలో రేపటి నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణతీవ్రత అధికంగా ఉన్నట్లు తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రేపటి నుంచి రెడ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గాలిలో తేమ శాతం తగ్గడం వల్లే తీవ్రమైన ఉక్కపోత ఉంటుందంటున్న వాతావరణశాఖ అధికారి ధర్మరాజుతో మా ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి. గత రెండు రోజులుగా ఎండ తీవ్రతలో స్వల్పంగా పెరుగుదల కనిపిస్తోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణ తీవ్రత అధికంగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో సుమారు 43.5 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. మెదక్‌లో సుమారు 42 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. హైదరాబాద్ నగరం, మిగిలిన జిల్లాల్లో ఎండ తీవ్రత సగటుకు దగ్గరగా సుమారు 40 డిగ్రీల వరకు కొనసాగుతుంది. గత రెండు మూడు రోజులుగా బంగాళాఖాతంలో గుర్తించదగ్గ అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుసంధానంగా రాష్ట్ర సరిహద్దుల్లో ద్రోణి ప్రభావం ఉంటుంది. ద్రోణి, అల్పపీడనానికి దగ్గరగా కొనసాగుతూ నైరుతి దిశగా, పశ్చిమ మధ్యస్థ బంగాళాఖాతం వైపుగా తమిళనాడు, రాయలసీమవైపుగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇది సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో కొనసాగడం వల్ల పగటి పూట ఉష్ణతీవ్రత అధికంగాను, ఉక్కపోతతో కూడిన వాతావరణం కనిపిస్తుంది. సాయంత్రం సమయంలో అక్కడక్కడ మేఘావృత్తమైన వాతావరణ పరిస్థితులు గమనించవచ్చు. ఈనెల 16 నుంచి ఎండ తీవ్రత ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఆదిలాబాద్, కుమురం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మినహాయించి మిగిలిన జిల్లాల్లో 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత కొనసాగి 17,18 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణ తీవ్రత అధికంగా ఉండే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల మేఘావృతమైన వాతావరణం ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవుల్లో కనిపిస్తుంది. అంచనా ప్రకారం ఈనెల 16 నాటికి నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబర్ దీవులను తాకే అవకాశం ఉంది. గాలిలో ఉన్నటువంటి తేమ, గాలి వీచే దిశ నైరుతి రుతుపవనాలు దక్షిణ భారత్?వైపు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. గత ఏడాది ముందస్తు గానే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకినట్లుగానే ఈసారి కూడా అలాంటి వాతావరణ పరిస్థితులున్నాయి. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వర్షం ప్రభావం ఉండే అవకాశం ఉంది. సంగారెడ్డి, వికారాబాద్? జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఇట్లాంటి వాతావరణ పరిస్థితులు ఈరోజు, రేపు కొనసాగి అనంతరం 17 నుంచి రాష్ట్రమంతటా పొడి బారిన వాతావరణం ఉంటుంది. ఎండతీవ్రత, ఉక్కపోత ఉంటుంది. భూ వాతావరణంలో వేడి వల్ల క్యుములోనింబస్ మేఘాల తీవ్రత అధికంగా ఉంటుంది. ఫలితంగా వడగండ్లు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలోనే 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత కొనసాగుతోంది. రానున్న రెండు రోజుల తర్వాత ఉష్ణతీవ్రత అధికంగా ఉండే సమయంలో అక్కడక్కడా ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో 16 నుంచి కొమురం భీం, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో 17 తేదీల్లో ఉష్ణతీవ్రత కొనసాగుతుంది. ఇలాంటి వాతావరణం మే 16,17, 18 వరకు కొనసాగే అవకాశం కనిపిస్తున్నాయి.

# హైకోర్టు నిర్మాణంలో అవినీతి మరకలు

**హైదరాబాద్ :** హైకోర్టు భవనాల నిర్మాణంలో అవినీతి చెద లు కనిపిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర నూతన హైకోర్టు భవ న సముదాయం, న్యాయమూర్తుల నివాసాల సముదాయాల నిర్మాణాన్ని చేపట్టింది. అయి తే హైకోర్టు భవన నిర్మాణం పనుల్లో నాణ్యతాలోపం, అంచనాలను భారీగా పెంచేలా.. పలు సాంకేతిక అంశాలను తెరపైకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా హైకోర్టు నిర్మా ణం చేపడుతున్న ప్రాంతంలోని మట్టి భారా న్ని మోసే సామర్థ్యం తక్కువగా ఉందని (మెత్తగా ఉందని) రికార్డులను తారుమారు చేసి.. అదనంగా లోతుగా తవ్వాలని, అలాగే అదనంగా కాంక్రీట్ పనులు, పిల్లర్లను వేయాల్సి ఉంటుందనేలా కొత్త పథకాన్ని తెరపైకి తీసుకువచ్చారు. దీంతో సెల్లార్లకు సంబంధించిన వ్యయం సుమారు 280 శాతం పెరిగిందని, మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయంలో సుమా రు 200 కోట్ల వరకు పెరిగిందని తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నూతన హైకోర్టు భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇందుకు రాజేంద్రనగర్‌లో ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆనుకుని సుమారు 100 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. నూతన హైకోర్టు నిర్మాణ భవన సముదాయాల నిర్మాణాన్ని చేపట్టేందుకు రూ. 2,583 కోట్ల వ్యయం అంచనాలతో పరిపాలనా అనుమతులను 2024 డిసెంబర్‌లో ఇచ్చారు. ఇందులో ప్రధానమైన కోర్టు భవనం, న్యాయమూర్తుల నివాస సముదాయం, న్యాయవాదులు, కక్షిదారుల కోసం.. ఇలా అన్ని రకాల వసతులతో నిర్మించే భవనానికి రూ. 1,443.73 కోట్లతో (ఈసీవీ–ఎస్టిమేటెడ్ కాంట్రాక్ట్ వాల్యూ) టెండర్లు పిలిచారు. అయితే సు మారు 4.95 శాతం ఎక్కువకు కోట్‌చేసిన డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రై.లి. అనే సంస్థ ఈ టెండర్‌ను రూ. 1,515 కోట్లకు దక్కించుకుందిమరో రూ. 603 కోట్లను హైకోర్టులో కావాల్సిన ఫర్నిచర్, ఇంటీరియర్, ఇతర వస్తుసామాగ్రిని ఏర్పాటు చేయడానికి కేటాయించారు. మొత్తం 36.52 లక్షల చదరపు అడుగుల మేర నిర్మాణ పనులను చేపట్టారు. జోన్–1లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లు 3, అడ్వొ కేట్స్ బ్లాక్‌లు 3, పబ్లిక్ వసతులు, సౌకర్యాల బ్లాక్, పబ్లిక పార్కింగ్, అడ్వొకేట్ పార్కింగ్, బార్ కౌన్సిల్‌ను నిర్మించనున్నారు. అలాగే ప్రధాన కోర్టు భవనంలో మొత్తం 51 కోర్ట్ హాళ్లు ఉంటాయి. వీటి మొత్తం విస్తీర్ణం 6.52 లక్షల చదరపు అడుగులు. ఇక జోన్–2లో హైకోర్టు చీఫ్ జస్టిస్ నివాసం, సచివాలయం, అలాగే మరో 41 న్యాయమూర్తుల బంగాళాలు, క్లబ్‌హౌజ్, ఆడిటోరియం, సెంట్రల్ రికార్డ్ రూం తది తర నిర్మాణాలు ఉండనున్నాయి. వీటికి అదనంగా జడ్జీల పార్కింగ్‌లను కూడా ఏర్పాటుచేస్తారు. వాస్తవానికి మట్టి బరువుమోసే సామర్థ్యాన్ని తగ్గించి చూపడంతో.. అదనపు పనులు చేపట్టే అవకాశం చిక్కింది. దీనివల్ల అదనంగా లాభం కలుగుతుంది. అలాగే.. చేసే పనుల్లోనూ నాణ్యత లేకుండా, సాంకేతిక అంశాలకు, డ్రాయింగ్ లకు విరుద్ధంగా పనులు చేస్తుండటంతో.. భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కొవాలి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంట్రాక్టరు కేవలం తమకు లాభం కలగాలనే ఉద్దేశంతో పునాది, బేస్ నిర్మాణంలో వాడాల్సినంత స్టీల్‌ను వాడటంలేదని తెలుస్తుంది. స్టీల్ సపోర్ట్ లేకుండానే.. రీఎన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్(ఆర్‌సీసీ) పనులు చేస్తున్నట్టుగా తెలుస్తుంది. అలాగే పద్ధతి లేకుండా బేస్ కాంక్రీట్ పనులు చేస్తున్నట్టుగా నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కన్సల్టెంట్ సంస్థకూడా గుర్తించింది. డ్రాయింగ్‌ల ప్రకారం కాకుండా.. ఇష్టారాజ్యంగా స్టీల్‌ను వాడుతున్నారు. షట్లర్ ప్లేట్లు సరైనవి వాడకపోవడం వల్ల కాంక్రీట్ వేసిన తరువాత ఉబ్బిపోయి పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఇలా కాంట్రాక్టరు తన ఇష్టారాజ్యంగా నిర్మాణం పనులు చేపడుతున్నట్టుగా అధికారులు కూడా గుర్తించినట్టు సమాచారం. రాష్ట్ర హైకోర్టు నూతన భవన సముదాయం నిర్మాణానికి సంబంధించి టీం వన్ ఇండియా ప్రై.లి. అనే ఇంజనీరింగు సంస్థను కన్సల్టెంట్‌గా నియమించుకున్నారు. ఈ కన్సల్టెంట్ సంస్థ.. హైకోర్టు నిర్మాణాలకు సంబంధించి సాంకేతిక అంశాలను పరిశీలిస్తుంది. అలాగే ?రడ్రాయింగ్‌లు, డిజైన్లను రూపొం దించి, వాటికి అనుమతి తీసుకుని వాటి ప్రకారం నిర్మాణ పనులను చేపట్టేలా చూస్తుంది. అయితే ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి సదరు టీం వన్ ఇండి యా ప్రై.లి. సంస్థ ప్రతినిధులతో.. కాంట్రాక్టు సంస్థ సరిగా వ్యవహరించడం లేదని, సహకరించడం లేదని పేర్కొంటూ.. దీనితోపాటు.. పలు సాంకేతిక అంశాలను పేర్కొంటూ.. 2025 డిసెంబర్ 17న సదరు కన్సల్టెంట్ సంస్థ హైకోర్టు బిల్డింగ్ కమిటీకి ఏకంగా లేఖ రాసింది. ఇందులోనే.. మట్టి బరువుమోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ) విషయంలో.. చుట్టుపక్కల 115 టన్నులు/స్కేర్‌మీటర్ ఉండగా.. హైకోర్టు నిర్మాణ స్థలంలో కేవలం 40 నుంచి 70 టన్నులు/స్కేర్ మీటర్‌గా పేర్కొనడాన్ని ఎత్తి చూపింది. దీనివల్ల అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై వ్యయ భారం పెరుగుతుందని, ఇది సరైందికాదంటూ తేల్చిచెప్పింది. సాయిల్ బియరింగ్ కెపాసిటీని సరిగ్గా నిర్ధారించడానికి ప్లేట్ లోడ్ టెస్ట్ నిర్వహించాలనికూడా కన్సల్టెంట్ సంస్థ రాసిన లేఖలో స్పష్టంగా సూచించింది. నిర్మాణ ప్రాంతంలో 160 మంది సాంకేతిక సిబ్బందిని వినియోగిస్తున్నామని కాంట్రాక్ట్ సంస్థ చెబుతున్నప్పటికీ.. కేవలం 20 నుంచి 30 మంది మాత్రమే ఉన్నారని, అలాగే నిర్మాణంలో 700 మంది కార్మికులు పనులు చేస్తున్నట్టుగా చెబుతున్నప్పటికీ.. కేవలం 150 నుంచి 200 మంది మాత్రమే పనులు చేస్తున్నారని.. దీని ప్రభావం పనుల నాణ్యతపై తప్పకుండా ఉంటుందని కన్సల్టెంట్ సంస్థ పేర్కొంది. హైకోర్టు నిర్మాణ పనులకు నియమించిన కన్సల్టెంట్ సంస్థ టీం వన్ ఇండియా ప్రై.లి. సంస్థ 2025 డిసెంబర్ 17న హైకోర్టు బిల్డింగ్ కమిటీకి రాసిన లేఖలో సుమారు 10 అంశాలను చర్చించారు. ఇందులో ప్రధాన మైనది మట్టి బరువు మోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ కాగా.. స్ట్రక్చరల్ డిజైన్‌లో తేడాలున్నాయని, అలాగే భవిష్యత్తులో హైకోర్టు భవనం ఎత్తు పెంచాల్సిన అవసరం లేదని స్పష్టంగా ఉన్నప్పటికీ.. ఈ నిబంధనను పక్కనపెట్టి.. భవిష్యత్తు అవసరాలమేరకు అంటూ అదనంగా మరోరెండు ఫ్లోర్ల నిర్మా ణం అనే అంశాన్ని పక్కనపెట్టినట్టుగా లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే సరైన సమయంలోనే అన్ని రకాల డ్రాయింగ్‌లను సమర్పించినట్టు, ఇందు లో గరష్టంగా ఐఐటీ స్థాయిలో పరిశీలిం చి అంగీకరించారని తెలిపారు. హైకోర్టు భవన సముదా యం చుట్టూ సుమారు 3.4 కి.మీ పొడవునా.. చుట్టూ ప్రహారీగోడ ని ర్మించాల్సి ఉందని పేర్కొన్నా రు. అలాగే.. సుమారు 100 ఎకరాల స్థలాన్ని చదునుచేసే విష యంలో మినిమం కట్ అండ్ ఫిల్ అనే పద్ధతిలో చేస్తే ఎర్త్ వర్క్ శ్రమ తగ్గుతుందని, తద్వారా వ్యయాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారుదీనితోపాటు.. బిల్డింగ్ ఎంట్రన్స్‌లు, ఎగ్జిట్‌దారులు వర దనీరు, డ్రెయిన్ల నిర్వహణ, ఫైర్‌సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు (2,800 వాహనాలు పార్కింగ్ చేసే అవకాశం), స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణంపై వారి డ్రాయింగ్‌లను, డిజైన్లను స్పష్టంగా పేర్కొంటూ.. తమ డ్రాయింగ్‌లు, డిజైన్లు, చేసిన సవరణలకు సంబంధించినవాటిని పరిశీలించి బిల్డింగ్ కమిటీ అనుమతి



ఇవ్వాలని కన్సల్టెంట్ రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. అదనంగా వ్యయం కాకుండా చూడాలని కూడా అందులో తెలపడం గమనార్హం. హైకోర్టు నిర్మాణంలో మొదటిదైన.. పునాదిలోనే అవినీతికి రాయిపడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి రూ. 1,515 కోట్లకు కాంట్రాక్టు కుదిరినప్పటికీ.. దీనిని వివిధ సాంకేతిక కారణాలను చూపెట్టి.. అదనంగా సుమారు రూ. 200 కోట్ల వరకు అంచనాలను పెంచినట్టుగా వినపడుతోంది. ఇందుకు ప్రధాన కారణంగా.. బరువుమోసే మట్టి సామర్థ్యాన్ని తక్కువగా చూపించినట్టు తెలుస్తుంది. వాస్తవానికి హైకోర్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలకు చుట్టుపక్కల మట్టికి బరువుమోసే సామర్థ్యం (సాయిల్ బియరింగ్ కెపాసిటీ 115 టన్నులు/ స్కేర్ మీటర్ ఉండగా.. హైకోర్టు నిర్మాణ ప్రాంతంలోని మట్టి బరువు మోసే సామర్థ్యం 40 టన్నులు/స్కేర్ మీటర్ నుంచి 70 టన్నులు/స్కేర్‌మీటర్‌గా చూపించి.. అందుకు అనుగుణంగానే నిర్మాణ పనులు చేపట్టారు. ఇందుకోసం ప్రైవేటు ల్యాబ్ నుంచి వచ్చిన రిపోర్టును సైతం మార్చివేశారనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. మట్టి బరువుమోసే సామర్థ్యాన్ని తగ్గించి చూపడంతో.. అదనంగా కాంక్రీట్, పిల్లర్లు, బేస్ కాంక్రీట్ పనులు పునాదులను వెడల్పుగా చేపట్టాల్సి వచ్చింది. జి+6 అంతస్తులతోపాటు.. పార్కింగ్ కోసం సెల్లార్ల తవ్వకాలు చేయడంతో.. మరింత దృఢంగా తయారుచేయాల్సిన అవసరం ఉందనేలా సాంకేతిక అంశాలను చూపెట్టి.. అదనపు పనులను చేపట్టినట్టు అరోపణలు గుప్పుమన్నారు. ఫౌండేషన్ తవ్వకాలు, పు టింగ్ వెడల్పు, వాటర్‌ప్రూఫింగ్, స్టీల్ పైల్స్ లాంటివి భూమి లోపలే చేపట్టాల్సి ఉంటుంది. వీటిని తూతూ మంత్రంగా చేసి.. పూర్తిచేస్తే.. భూమిలోపల ఉంటాయి కనుక ఎవరూ కనుక్కోలేరన్నమాట. అదనంగా సెల్లార్‌ను నిర్మించాల్సి వచ్చింది. దీనితో సుమారు రూ. 200 కోట్ల వరకు అంచనాలు పెరిగినట్టుగా అధికారవర్గాల్లోనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి కన్సల్టెంట్ గుర్తించిన తీవ్రమైన అంశాలపై రోడ్లు భవనాల శాఖ అధికారుల్లోనూ చర్చ జరిగినట్టుగా తెలుస్తుంది. అయితే తెరవెనుక రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన నేతల అజమాయిషీలో ఉండే ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన హుకూంతో.. ఆర్ అండ్ బీ అధికారులు మౌనం పాటించాల్సి వచ్చిందనే చర్చ జరుగుతోంది. వాస్తవానికి కన్సల్టెంట్ గుర్తించిన తీవ్రమైన అంశాలపై రోడ్లు భవనాల శాఖ అధికారుల్లోనూ చర్చ జరిగినట్టుగా తెలుస్తుంది. అయితే తెరవెనుక రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన నేతల అజమాయిషీలో ఉండే ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన హుకూంతో.. ఆర్ అండ్ బీ అధికారులు మౌనం పాటించాల్సి వచ్చిందనే చర్చ జరుగుతోంది. నాణ్యతలోపంగా, భారీగా వ్యయం పెంచేలా పనులు చేపట్టడాన్ని వ్యతిరేకించడంతో.. కన్సల్టెంట్‌ను తప్పించే ప్రయత్నంకూడా జరిగినట్టుగా తెలుస్తుంది. అధిక వ్యయం జరగనున్న అంశాలను ప్రస్తావించకుండా.. ఇతర సాంకేతిక అంశాలను సాకుగా చూపెట్టి.. అవసరమైతే.. కన్సల్టెంట్‌ను తప్పించి.. కొత్త కన్సల్టెంట్‌ను నియమించుకుం టామనేలా హెచ్చరించినట్టుగా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే.. బిల్డింగ్ కమిటీకి కన్సల్టెంట్ లేఖ రాస్తూ.. అందులో సుమారు 10 అంశాలను లోతుగా విశ్లేషించి. తెరవెనుక జరుగుతున్న అంశాలను బిల్డింగ్ కమిటీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేసినట్టుగా సమాచారం. అయితే దీనిపై ఎలాంటి చర్యలు ఇప్పటివరకు లేవు. ఇక ఏం జరుగుతుందోనని అందరూ ఎదురుచూస్తున్నారు. మొత్తానికి అందరికీ న్యాయం అందించే హైకోర్టు భవన సముదాయం నిర్మాణంలో అవినీతి పునాదులు ఉండటంపై సర్వత్రా చర్చనీయాంశమయ్యింది.

## ఇంటర్ విద్యలో సమూల మార్పులు

ఇంటర్మీడియట్ విద్యలో సమూల మార్పులకు ఇంటర్‌బోర్డు శ్రీకారం చుట్టింది. ఇకపై ఇంటర్ ప్రథమ సంవత్సరంలోనూ ప్రయోగ పరీక్షలు ఉండనున్నాయి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టులో ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫస్ట్ ఇయర్‌లో 15 మార్కులు, సెకండ్ ఇయర్‌లో 15 మార్కులకు ఈ ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఇంటర్ విద్యలో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. గణితంలో 75 మార్కులకు బదులు 60 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ఒక్కో ఏడాదికి 15 మార్కులు కేటాయించారు. హ్యూమానిటీస్‌లో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్?కు సంబంధించి 20 మార్కులు కేటాయిస్తారు. ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు బదులు 80 మార్కులకే ఉండనున్నాయి. భాషా విభాగాల్లోనూ 100 మార్కులకు బదులుగా 800 మార్కులకు పబ్లిక్ పరీక్షలు ఉంటాయి. లాంగ్వేజ్ సబ్జెక్టుల్లో 20 మార్కులకు ఇంటర్నల్ అసెస్?మెంట్ ఉంటుంది.

## ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు

-మొదటిపేజీ తరువాయి

ఛార్జిషీటులో చేర్చింది. 2023లో విదేశీ సంస్థకు నిబంధనలు ఉల్లంఘించి డబ్బులు చెల్లించారని కేసు నమోదైంది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి రూ.55కోట్లు ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. గతంలో కేటీఆర్, అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డి, ఎఫ్ఈఓ ప్రతినిధులను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు.

**అసలేంటీ ఈ–కార్ రేసు కేసు**

హైదరాబాద్ నగరంలో 2023లో నిర్వహించిన ఫార్ములా ఈ–రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లించడం వల్ల తెలంగాణ ప్రభుత్వానికి రూ.కోట్లు నష్టం వాటిల్లిందని అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం విదితమే. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాను నిధులను విడుదల చేసినట్లుగా అప్పట్లో ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన అర్వింద్ కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలాన్ని సమర్పించారు. ఈ కేసులో గతంలో ఏసీబీ మాజీ మంత్రి కేటీఆర్‌ను సైతం విచారణ చేసి వాంగ్మూలం నమోదు చేసింది. తాజాగా జులై 31న విచారణకు హాజరుకావాలని కేటీఆర్?ను ఏసీబీ న్యాయస్థానం ఆదేశించింది.

## లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ అండ్ హెల్త్ టెక్ ఆవిష్కరణలలో ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. ఒక విశేషమైన ఘనత ఏమిటంటే, ప్రపంచంలోని అగ్రగామి పది లైఫ్ సైన్సెస్ కంపెనీలలో తొమ్మిదింటికి చెందిన సాంకేతిక, ఆవిష్కరణ కేంద్రాలకు ఇప్పుడు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఘనత సాధించిన, యునైటెడ్ స్టేట్స్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం ఇదే. పటిష్టమైన విధాన కార్యాచరణ విధానాలు, వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలు మరియు లక్షిత సంస్థాగత నిర్మాణం వంటివి దీనికి కీలక చోదకాలుగా ఉన్నాయి. ఇవి తెలంగాణను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి. ఈ పరివర్తన దశలో అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్ది, విస్తరించడంలో చూపిన నాయకత్వానికి బోర్డు ఏకగ్రీవంగా సీఈఓ శక్తి ఎం. నాగప్పన్‌ను ప్రశంసించింది. ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభినందనలను నమోదు చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను 'సలహాదారు (లైఫ్‌సైన్సెస్)'గా నియమించిందని, అలాగే ఆయన తెలంగాణ లైఫ్‌సైన్సెస్ ఫౌండేషన్ బోర్డులో కొనసాగుతారని బోర్డు పేర్కొంది.

## మోదీ పొదుపు మంత్రం



-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 9 వాహనాలతో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్ కొనసాగుతుంది. చమురు పొదుపు వేళ అది 4 నుంచి 5 వాహనాల వరకు కుదిస్తారని అధికార వర్గాల నుంచి విశ్వసనీయ సమాచారం. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

**ఆదర్శంగా మోదీ ఆలోచన**

చమురు వినియోగం సాధ్యమైనంత తగ్గించాలని, వర్క్ ఫ్రం హోం బెటర్ ఆప్షన్ అని ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మోదీ ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంధనాన్ని పొదుపు చేసే ప్రయత్నంలో భాగంగా స్వయంగా దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. తన అధికారిక (ప్రధానమంత్రి) కాన్వాయ్?లోని వాహనాల సంఖ్యను దాదాపు సగానికి తగ్గించారు. అదే విధంగా బంగారం కొనుగోళ్లు, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆసక్తికరంగా ప్రసంగించిన విషయం తెలిసిందే.

**గవర్నర్ కాన్వాయ్ కుదింపు**

ఇంధన వాడకాన్ని తగ్గించాలన్న ప్రధాని పిలుపు మేరకు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శు క్లా తన కాన్వాయ్‌లోని వాహనాలను సగానికి పైగా తగ్గించాలని ఆదేశించారు. సీఎం, మంత్రులు కూడా కాన్వాయ్‌ను తగ్గించుకోవాలన్న ఆయన స్వదేశీ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలని అన్నారు.

**చర్యలు పాటిస్తున్న మంత్రులు**

దీంతో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వాహన కాన్వాయ్ తగ్గింపు చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. తమ కాన్వాయ్‌లలో ఉపయోగించే వాహనాల సంఖ్యను తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇకపై జిల్లాల్లో పర్యటించేటప్పుడూ కాన్వాయ్‌లలోని వాహనాలను సగం తగ్గించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రులు, ఇతర వీఐపీలూ సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించి చమురు పొదుపు అంశాన్ని చూడాలని సూచించారు.

**మార్గదర్శకాలు జారీ చేసిన మహారాష్ట్ర**

ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్ కాన్వాయ్?లోని వాహనాలను తగ్గించుకున్నారు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా కఠిన నిర్ణయాలు తీసుకుంటుంది. ఉన్నతాధికారులతో సహా ప్రజాప్రతినిధులు చమురు పొదుపు చర్యలు పాటించాలని మార్గదర్శకాలు జారీ చేసింది.

## కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి

**హైదరాబాద్:** నీట్ పేపర్ లీక్, పరీక్ష రద్దుపై సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో స్పందించారు. నీట్ పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్ అంధకారంలోకి నెట్టారని.. దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులకు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన ట్వీట్ చేశారు. మే 3న జరిగిన నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థుల్లో టెన్షన్ నెలకొంది. పేపర్ లీక్, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిందితులు ఎంత పెద్దవారైనా కఠినంగా శిక్షించాలి" అని రేవంత్ పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వం పారదర్శక దర్యాప్తు చేపట్టాలి. వ్యవస్థ వైఫల్యాలతో అమాయక విద్యార్థులు నష్టపోకూడదు. పోటీ పరీక్షలు అవకాశాలకు మార్గం కావాలి గానీ భయానికి కాదు. విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని రేవంత్ ట్వీట్ చేశారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు

| మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** : పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు కాల్చొద్దు.. భూమి సారాన్ని కాపాడండి

| రైతులకు అవగాహన కల్పించిన వైరా కేవీకే శాస్త్రవేత్తలు




**సికె న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు మే 14 2026:** ఏన్కూరు మండలంలోని తూతకలింగన్నపేట రైతు వేదికలో రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా వైరా కేవీకే విస్తరణ శాస్త్రవేత్త ఫణి శ్రీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు రైతులకు పంట కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చకుండా భూమిలోనే దున్నుకోవాలని సూచించారు.

పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. అలాగే గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. పంట అవశేషాలను భూమిలో కలపడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని, తద్వారా పంట దిగుబడులు కూడా అధికంగా వచ్చే అవకాశముంటుందని పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యంత్రాలను వినియోగించుకుని పంట అవశేషాలను సేంద్రియ ఎరువులుగా మలచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూతకలింగన్నపేట సర్పంచ్ గూగులోతు ప్రవీణ్, ఉప సర్పంచ్ నామ వెంకయ్య, ఏఈఓ భవ్యతో పాటు పలువురు రైతులు పాల్గొని శాస్త్రవేత్తలు తెలిపిన సూచనలను ఆసక్తిగా వినిపించారు.

## వనపర్తి' నుంచి 'చదువుల పర్తి'కిడిజిటల్ బాట



**సికె న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**కోటి రూపాయలతో తెలంగాణ తొలి డిజిటల్ లైబ్రరీ ప్రారంభం, రోజూ 400 మంది విద్యార్థుల సందడిలి : పుస్తకం పట్టుకుంటే భవితే మారుతుందనే నమ్మకంతో వనపర్తి జిల్లా కొత్త చరిత్రకు తెరతీసింది. మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన తెలంగాణ తొలి డిజిటల్ లైబ్రరీ సరస్వతి పూజతో లాంఛనంగా ప్రారంభమైంది.

విద్యార్థుల కోసం ~~ా వాటర్ ప్లాంట్‌తో సహా అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి "శాలువాలు వద్దు, పుస్తకాలు ముద్దు. ప్రతి ఇంటినీ లైబ్రరీగా మార్చాలి" అని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రంలోనే మొదటి డిజిటల్ లైబ్రరీ మన వనపర్తిలో ఏర్పాటు కావడం గర్వకారణం. దీన్ని 'చదువుల పర్తి'గా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఈ లైబ్రరీకి రోజూ 300 నుంచి 400 మంది విద్యార్థులు వస్తుండగా, పుస్తకాల కొనుగోలు కోసం అదనంగా రూ.10 లక్షలు కేటాయించారు. ఫర్నిచర్‌కు పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. "విద్యను ఎవరూ దోచుకోలేరు" అంటూ శివసేనారెడ్డి పుస్తకాలు విరాళంగా ఇస్తామని ప్రకటించారు. రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలనే లక్ష్యంతో వనపర్తి ఇక పుస్తకాల పండుగ చేసుకోనుంది

# బతుకు భారమై... జీవితం అవిటిదై

## వరద బాధితుడికి అందని సహాయం... ప్రభుత్వ ఆదరణ కోసం ఎదురుచూపులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని. చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు (40) కుటుంబానికి జరిగిన విషాదం మాటల్లో చెప్పలేనిది. 2024లో వచ్చిన తుపాను కారణంగా చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఉప్పొంగి మున్నేరు వరద భీభత్సాన్ని సృష్టించాయి. ఆ వరదల వల్ల ఎన్నో కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఆ బాధితుల్లో నాగేశ్వరరావు కుటుంబం ఒకటి.వరద తగ్గిందని భావించి భార్య వసంతతో కలిసి బయలుదేరిన నాగేశ్వరరావు, ఖమ్మం--దంసలాపురం ఫ్లైఓవర్ సమీపానికి చేరుకోగానే బురద కారణంగా ద్విచక్ర వాహనం జారి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో భార్య వసంత తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అదే సమయంలో నాగేశ్వరరావుకు కుడిచేయి విరిగింది.కుటుంబ సభ్యులు ఆయనకు చికిత్స అందించేందుకు ఎంతో ప్రయత్నించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించినప్పటికీ చేయి పూర్తిగా పనిచేయకుండా పోయింది. దీంతో నాగేశ్వరరావు వికలాంగుడిగా మారి, ప్రస్తుతం ఒక్క చేత్తోనే తన పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

భార్యను కోల్పోయి, ఇద్దరు కుమారుల బాధ్యతలను మోస్తున్న నాగేశ్వరరావు, శారీరక వైకల్యం కారణంగా ఎలాంటి పనులుచేసుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రమాదం జరిగి దాదాపు ఒక సంవత్సరం ఎనిమిది నెలలు గడిచినా ప్రభుత్వం ద్వారా రావాల్సిన శ్రీనిధి ఇన్సూరెన్స్ ఇప్పటికీ అందలేదు.ఇక వికలాంగుల పెన్షన్ కోసం చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. కుడిచేయి పూర్తిగా పనికిరాకపోయినా, వైద్యులు 40 శాతం వికలాంగత్వమే ఉందని ధృవీకరణ పత్రం ఇవ్వడంతో ఆయనకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదు.కష్టపడి బతికే జీవితాన్ని ఒక్క ప్రమాదం ఛిద్రము చేసింది. భార్యను కోల్పోయి, శారీరక వైకల్యంతో జీవితం భారంగా మారిన నాగేశ్వరరావును ప్రభుత్వం, అధికారులు తక్షణమే ఆదుకుని న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గోదావరి స్నానాల రేవు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 14,**
భద్రాచలం పట్టణంలోని పవిత్ర గోదావరి నది స్నానాల రేవు వద్ద విషాదకర ఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధారణలో ఉన్న ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గోదావరి తీరంలో లభ్యమైంది. మృతుడు సుమారు 30 సంవత్సరాల పైబడిన వయస్సు కలిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, సదరు వ్యక్తి గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. స్నానం చేస్తున్న సమయంలో ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడం వల్ల మృతి సంభవించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అయితే నీటిలో మునిగి మరణించారా లేక అనారోగ్య సమస్యతో ప్రాణాలు కోల్పోయారా అన్నది పోస్టుమార్టం నివేదిక అనంతరం స్పష్టత రానుంది.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అపరిచిత వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన చేతిపై వినాయకుడి పచ్చబొట్టు, గుండెలపై శివయ్య పచ్చబొట్టును పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

భక్తులు, స్థానికులు, పోలీసు సిబ్బంది ఘటన స్థలంలో పాల్గొన్నారు.

## ఘనంగా టీజీఎఫ్‌డీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 14,**
తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆధ్వర్యంలో పాల్వంచ మరియు కొత్తగూడెం టీజీఎఫ్‌డీసీ డివిజన్లలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కార్పొరేషన్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. కార్పొరేషన్‌లో సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, కార్పొరేషన్ సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావంతో పనిచేయడం వల్లే సంస్థ లాభాల బాటలో కొనసాగుతూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో కార్పొరేషన్ ముందంజలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా దోహదపడుతోందని పేర్కొన్నారు.

పాల్వంచ, కొత్తగూడెం డీఎంలు, పాల్వంచ ఎఫ్‌డీఓ, కార్పొరేషన్ వివిధ విభాగాల సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా "కొసల గ్రాండ్" ఓపెనింగ్...



**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,**భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్, లారీ ఆఫీస్ పక్కన అత్యాధునిక అంగులతో నిర్మించిన "కొసల గ్రాండ్" ఓపెనింగ్ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కోసల గ్రాండ్ నీ ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరావు, అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోసల గ్రాండ్ నిర్వహుకులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు వారికి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 14**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ విశిష్టతపై అధికారులు వివరాలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న మంత్రి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు సమాచారం. దేవస్థానం అధికారులు, వేద పండితులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ఫారాలను మార్పు చేసి ప్రతి పాధిత ప్రదేశాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ డిఈ

శ్రీ బండి శ్రీనివాస్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మత్కేపల్లి గ్రామంలో ప్రస్తుతం రైతుల పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మార్పు చేసే ప్రతిపాదిత ప్రదేశాన్ని విద్యుత్ శాఖ డిఈ శ్రీ బండి శ్రీనివాస్ పరిశీలించారు.

గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ పొలాల్లో ఉండడం వల్ల ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినప్పుడు లేదా మరమ్మత్తులు నిర్వహించాల్సిన సమయంలో విద్యుత్ శాఖ సిబ్బందికి అక్కడికి చేరుకోవడం చాలా ఇబ్బందికరంగా మారుతోంది. అదేవిధంగా కొన్ని చోట్ల విద్యుత్ తీగలు ఇళ్ల పైభాగం మీదుగా వెళ్లడం గ్రామ ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్కదృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ మార్పు స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.

గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, అలాగే విద్యుత్ సేవలను సులభంగా నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు పక్కకు త్వరలోనే మార్చనున్నట్లు విద్యశాఖ అధికారులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది కోటేశ్వరరావు, నర్సంశెట్టి చలమయ్య, వీరాంజనేయ ఎల్లింగ్ షాప్ యజమాని తిరుపతి కొండలరావు పాల్గొన్నారు

# రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!

- పదేళ్లు రైతులను గోసపెట్టి.. ఇప్పుడు 'సోల్లు' పురాణమా?
- నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు
- ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్-1 ప్రజా దర్బార్ లోమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు



**సికే న్యూస్ ప్రతినిధి ఏదులాపురం** : పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' క్లస్టర్-1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**నాడు వరి వేస్తే ఉరి.. నేడు కపట కన్నీరు!**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దోసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

**విషం కక్కుతున్న విపక్షాలు..**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

**చేతల్లో చూపిస్తున్నాం..**

సోల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు.. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా ?5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , 15 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ఒక న్యాయం సామాన్యులకు ఒక న్యాయమా....?

- బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి.
- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి.
- ఐద్వా ఆధ్వర్యంలో బండి భగీరథని అరెస్టు చేయాలని నిరసన




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, మే 14,**
అత్యాచారం లైంగిక దాడి కేసులలో మంత్రి కుటుంబ సభ్యులకు ఒక న్యాయం సామాన్యులకు ఒక న్యాయం ఉంటుందా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి ప్రశ్నించారు. 17 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి కుమారుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాజుపేట కాలనీలో బండి భగీరథుని అరెస్టు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభలో సీతాలక్ష్మి మాట్లాడారు. బండి సంజయ్ కుమారుడి పైన ఫోక్ షో కేసు నమోదు వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికి అరెస్టు చేయకుండా నోటీసులు ఇవ్వడం ప్రశ్నించారు. ఇటువంటి కేసులలో సామాన్యుల కుటుంబ సభ్యులు ఉంటే వెంటనే అరెస్టు చేసి విచారించడం ఒకవేళ నిందితుడు తప్పించుకొని పోతే అతని కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకునే పోలీసులు బండి సంజయ్ ని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. బేటి బచావో అనేదనాదం చేసే మోది తన క్యాబినెట్ సాహ్య మంత్రి కుమారుడు మైనర్ బాలికపై అత్యాచారం చేస్తే స్పందించక పోవడం దుర్మార్గమని అన్నారు. బిజెపి ఆడపిల్లల పట్ల తన నిజ స్వరూపం బండి సంజయ్ వ్యవహారంతో మరోసారి బయటపడిందని అన్నారు. బండి సంజయ్ కుమారుడైన భగీరథ చరిత్ర మొత్తం అనేక రకాల వివాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుందని సీతాలక్ష్మి గుర్తు చేశారు. గతంలో సైతం కళాశాలలో పలు విద్యార్థులపై పైశాచికంగా దాడులు చేసి గాయపరిచి కేసును సైతం ఎదుర్కొన్నాడని అన్నారు. అటువంటి భగీరథ అరెస్టు చేయకుండా స్వేచ్ఛగా వదిలేస్తే మరిన్ని అగత్యాలు చేస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ మనం మనం ఒకటే అన్న నినాదంతో కాపాడుతున్నట్టు స్పష్టమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బండి సంజయ్ కుమారుడిని అరెస్టు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథుని తప్పించిన సంజయ్ కుటుంబ సభ్యులపై కూడా కేసును నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమిస్తుంటామని సీత లక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కనక శ్రీ రమణ రాధ ఎస్ కే చోటిమా హైమావతి పద్మ జి నాగలక్ష్మి ఎం వేగం ఎస్ కే దేవి కొమరం రుక్మిణి తదితరులు పాల్గొని బండి సంజయ్ కుమారుని అరెస్టు చేయాలని నినాదాలు చేశారు

# పెద్దతాండ లో బడిబాట సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు...




**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం నార్య నాయక్ మరియు అమ్మ కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వల్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను అందరూ బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది ప్రతి ఒక్కరు గవర్నమెంట్ పాఠశాలకు పంపించాలని చెప్పడం జరిగింది త్వరలో స్కూల్ ఓపెన్ అయినప్పుడు మన తెలంగాణ గవర్నమెంట్ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ మరియు పిల్లలకు ఒక కిట్టు ఇవ్వడం జరుగుతుందని ఆ కిట్టులో పిల్లలకు షూలు మరియు టై మరియు డ్రస్సులు అన్ని కలిపి ఒక కిట్టు ఇవ్వడం జరుగుతుంది తల్లిదండ్రులకు ఎటువంటి ఖర్చులు లేకుండా గవర్నమెంట్ అన్ని ఇచ్చి నాణ్యమైన విద్య అందిస్తుంది అందువలన మనము అందరం మన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ లకు పంపించి వేళల్లో ఫీజులు కట్టి అప్పుల పాలు కావద్దని తల్లిదండ్రులకు సర్పంచ్ వివరించి చెప్పడం జరిగింది. మరియు పిల్లలతో కలిసి ర్యాలీగా తిరగడం జరిగింది స్కూల్ ఓపెన్ అయ్యేవరకు పిల్లలకు జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులు సూచించడం జరిగింది

# జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా...



- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు...
- పాల్వంచలో రేపు మెగా జాబ్ మేళా 120 ఉద్యోగ ఖాళీల భర్తీకి కసరత్తు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,**జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన (శనివారం) పాల్వంచలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాల్వంచ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.ప్రముఖ కంపెనీల్లో కొలువులు:

ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి. అపోలో ఫార్మసీ: హైదరాబాద్ లోని సంస్థలో 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతను బట్టి నెలకు రూ. 12,500 నుండి రూ. 25,000 వరకు జీతం ఉంటుంది.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ కోసం 20 బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరికి రూ. 17,500 నుండి రూ. 30,000 వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయి.అర్హతలు 19 నుండి 34 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ, బి.టెక్, ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలి. జిల్లాలోని అన్ని మండలాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు.

మరిన్ని వివరాలకు 7207917714 (అపోలో) లేదా 9866774459 (శ్రీరామ్ ఇన్సూరెన్స్) నంబర్లను సంప్రదించవచ్చునీ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు

# రైతులు సేంద్రియ పద్ధతి పాటించాలి,

- క్రీమ్సహారా పిచకారి తాగించాలి,
- వ్యవసాయ శాస్త్రవేత్త పుష్పవల్లి,




**మే 14 (సి కే న్యూస్) చేగుంట /**చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డా. పుష్పవల్లి మాట్లాడుతూ రైతులు వర్షా కాలంలో వరి పంట సాగు చేసే ముందు రైతులు పచ్చి రొట్ట పంటలను మోకాలి దాని ఎత్తు వరకు పెంచి కలియ దున్నితే 20-30 శాతం వరకు యూరియా వాడకం తగ్గించవచ్చు అని తెలియచేసారు. పంటలలో రసాయనాలు తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే వాడాలి అని, పక్షి స్థావరాలను, లింగ ఆకర్షణ బుట్టలను వాడి పురుగులను నియంత్రించాలని వారు సూచించారు. లెగ్యూమ్ జాతికి చెందిన అపరాలు మరియు నూనె గింజల పంటలతో పంట పంట మార్పిడి పాటించడం, సాగు నీటినిఆదా చేయడం, సేంద్రియ పద్ధతులను పాటించడం పై రైతులకు అవగాహన కల్పించారూ. కార్యక్రమంలో డా. తరుణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి, పంచాయతీ సెక్రెటరీ సమీరా,వార్డ్ మెంబర్లు,ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు అందుబాటులో. మండలం కేంద్రంలో మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభం.

- హోల్సేల్ రిటైల్ ధరకు లభించును కస్టమర్లు సంప్రదించాలి.

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 14.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్ లో పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మేడ్ ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభించినారు. షాపు ఓనరు బత్తిని పద్మ సత్యనారాయణ మీడియా ద్వారా మాట్లాడుతూ. మావద్ద అన్ని రకాల మందులు భారీ డిస్కౌంట్ లో లభించునని షాపు 24 గంటల అందుబాటులో ఉండనని.

ఈ అవకాశాన్ని మండల పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఒకసారి షాప్ కు వచ్చి సంప్రదించాలని కస్టమర్లను ఆర్ఎంపి డాక్టర్ లను మండల నాయకులను మీడియా ద్వారా కోరినారు.

ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం, సర్పంచ్ మద్దెల వనజ స్వామి



**మే 14 (సి కే న్యూస్) చేగుంట/**దౌల్తాబాద్ గొడుగుపల్లి గ్రామం లో బీసీ కాలనీ 2 బీహెచ్ కే కి సీసీ రోడ్ పనులను శంకు స్థాపన చేసిన, సర్పంచ్ మద్దెల వనజ స్వామి,వారు మాట్లాడుతూ గ్రామాని అని విధాలుగా అభివృద్ధి లక్ష్యంగా, పనిచేస్తాము, గ్రామంలోని ప్రజలు అభివృద్ధికి సహకరించాలని తెలిపారు, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మన గ్రామం ఉండాలని అందుకు వార్డ్ సభ్యులు ఎప్పటికప్పుడు మీ వార్డ్ లను పరిశీలించాలని తెలియజేశారు, కార్యక్రమంలో దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, వార్డు సభ్యులు కర్రె మహేశ్, మద్దెల భాగ్యలక్ష్మి, మల్లేశ్ దుర్గని, నర్సింలు దుధేడ, లక్ష్మి సట్టా, లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, నల్ల నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశేఖర్ రెడ్డి, నల్ల కుమార్, దుర్గానీ జీవయ్య, తదితరులు పాల్గొన్నారు,

# బస్సు సౌకర్యం లేక విద్యార్థులు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.



వెంటనే ఏర్పాటు చేయాలి.

రీజనల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేత.

**సీ కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 14.** తుర్కపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కోసం ఎమ్మెల్యే గారి లెటరు తీసుకొని ఉమ్మడి నల్గొండ జిల్లా రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి సార్ ను కలిసి వలిగొండ నుండి ఆరూరు తుర్కపల్లి ఆత్మకూరు వరకు బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా మాజీ ఎంపిటిసి పలుసం సతీష్ గౌడ్ మాజీ వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గరిసె రవి కోరడం జరిగినది.

# బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన సర్పంచ్...

**సికే న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి బోయ కిష్టన్న.** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దతండ గ్రామంలో బడిబాట కార్యక్రమం నార్య నాయక్ అమ్మ కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు వల్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు సర్పంచ్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను అందరూ బడికి పంపించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది ప్రతి ఒక్కరు గవర్నమెంట్ పాఠశాలకు పంపించాలని చెప్పడం జరిగింది త్వరలో స్కూల్ ఓపెన్ అయినప్పుడు మన తెలంగాణ గవర్నమెంట్ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ మరియు పిల్లలకు ఒక కిట్టు ఇవ్వడం జరుగుతుందని ఆ కిట్టులో పిల్లలకు షూలు మరియు టై మరియు డ్రస్సులు అన్ని కలిపి ఒక కిట్టు ఇవ్వడం జరుగుతుంది తల్లిదండ్రులకు ఎటువంటి ఖర్చులు లేకుండా గవర్నమెంట్ అన్ని ఇచ్చి నాణ్యమైన విద్య అందిస్తుంది అందువలన మనము అందరం మన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ లకు పంపించి వేళల్లో ఫీజులు కట్టి అప్పుల పాలు కావద్దని తల్లిదండ్రులకు సర్పంచ్ వివరించి చెప్పడం జరిగింది. మరియు పిల్లలతో కలిసి ర్యాలీగా తిరగడం జరిగింది స్కూల్ ఓపెన్ అయ్యేవరకు పిల్లలకు జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులు సూచించడం జరిగింది

## రైతుల శ్రమను దోచుకుంటే ఊరుకోం - చింతకాని ఎస్ఐకి ఫిర్యాదు!

। చింతకాని మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మక్క రైతుల అమాయకత్వాన్ని, అవసరతను ఆసరాగా చేసుకుని, మక్క పంటను మార్కెట్‌కు తరలించే లారీలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, లారీ కాంట్రాక్టర్ భద్రం రైతుల దగ్గర ఒక్కో టిక్కీకి ?50 నుండి ?100 వరకు అక్రమంగా వసూలు చేస్తునటువంటి సందర్భంలో
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూశానా మేరకు, రైతులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
ఈ దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చింతకాని ఎస్ఐ (గా×) కి ఫిర్యాదు చేయడం జరిగింది.
రైతు పండించిన ప్రతి గింజకూ సరైన ధర దక్కాలి, రవాణాలో ఇలాంటి దళారీ వ్యవస్థను, అక్రమ వసూళ్లను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.
రైతు శ్రేయస్సే ధ్యేయంగా మా పోరాటం కొనసాగుతుంది
ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు,మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరావు ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, నాయకులు గడ్డం శ్రీను, సర్పంచ్ పరిశుద్ధరావు,నాయకులు నన్నక గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఆనందోత్సాహంతో పేద ప్రజలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలోలి... రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక ఉవిద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో.. నాగులవంచ గ్రామానికి చెందిన శిలివేరు నాగదేవత వీరబాబునిర్మించుకున్న ఇంటిని ఈరోజు గృహప్రవేశం చేశారు ఈ లికార్యక్రమానికి నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం హాజరై ,ఇంటిలోకి ప్రవేశం చేశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ నాయకులు , ఆలిస్యం బసవయ్య, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతి రావు,సిరిసాని రమణ ప్రసాద్ ( బాబు), ముత్తినేని ప్రియాంక గ్రామ పెద్దలు, జొన్నలగడ్డ సుధాకర్,ఏసు గోపయ్య, సిలివేరు వీరబాబు,కాకర్ల వెంకన్నలి, తదితరులు పాల్గొన్నారు

### రైతుల కోసం రోడ్ ఎక్కిన రెవిన్యూ పోలీసు సిబ్బంది.

। అధికారుల పోలీసుల సహాయం, రైతులకు భరోసా



**మే 14 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలో లారీల కొరత ఉంది అని తెలుసుకున్న అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, పి పి సి వద్ల కొనుగోలు సెంటర్కు పిపిసి వద్ద లారీల కొరత ఉన్న విషయాన్ని ఆర్డీవో జయ చంద్రా రెడ్డి, తహసీల్దార్ శివ ప్రసాద్ గుర్తించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు రెవెన్యూ మరియు పోలీస్ శాఖల సిబ్బంది సంయుక్తంగా రోడ్డెక్కి చర్యలు చేపట్టారు.
ఇందులో భాగంగా చేగుంట గర్ధవర్ లు జయ భరత్ రెడ్డి సుజాత మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్తున్న లారీలను నిలిపివేసి, వాటిని ప్యాడి ప్రోక్యూమెంట్ సెంటర్పి కు మళ్లించడం ద్వారా ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ చర్యలతో రైతులకు ఊరట లభించడంతో పాటు కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతూ కొనుగోలు వేగంగా జరుగుతున్నాయి రోడ్డెక్కి చర్యలు చేపట్టారు.
ఇందులో భాగంగా చేగుంట
ఆర్ఐ లు జయ భరత్ రెడ్డి, సుజాత, మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్తున్న లారీలను నిలిపివేసి, వాటిని ప్యాడి ప్రోక్యూమెంట్ సెంటర్ కు మళ్లించడం ద్వారా ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ చర్యలతో రైతులకు ఊరట లభించడంతో పాటు కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతూ కొనుగోలు వేగంగా జరుగుతున్నాయి వారి తెలిపారు,

# కాంపల్లి శేషగిరిరావు కి నివాళులర్పించిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.

**శేషగిరి మరణం పార్టీకి తీరని లోటు..**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని రైల్వే కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరిరావు జ్ఞాపకార్థ కూడిక (దిన దిశ) కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంబటి మాట్లాడుతూ.. శేషగిరి అకాల మరణం చెందటం చాలా బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకోసం ఎంతో కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సైనికులగా పని చేశాడని, ఈ రైల్వే కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శేషు కుటుంబానికి ఎప్పుడు అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, నాగులంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, అరుమళ్ళ రాజేష్,మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం



। అభినందన సభకు హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
। కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ బాధ్యత విలువలతో కూడుకున్నది
। డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ బాధ్యత విలువలతో కూడుకున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొదుమూరు జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేయడం అదృష్టంగా భావించాలని నూతనంగా ఎన్నికైన కన్నెబోయిన గోపి యాదవ్ కు సూచించారు. మండలంలో పార్టీ బలోపేతానికి నాయకులందరినీ సమన్వయం చేసి కార్యకర్తలు కు అండగా ఉండాలని అప్పుడే పార్టీ గ్రామస్థాయిలో బలోపేతమవుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో నాయకులందరూ సమర్థవంతంగా పనిచేయాలని అప్పుడే పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అన్నదాతలకు అండగా ఉండాలని మండల నాయకులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని అందుకు ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ నిదర్శనమని కొనియాడారు. రైతులు పండించిన పంటలను సకాలంలో కొనడంతో పాటు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులు చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తల బాధ్యతని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కావలసిన నిధులు ఇస్తున్న నేపథ్యంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేయాలని అందుకు నూతనంగా ఎన్నికైన గోపి యాదవ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆకాంక్షించారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన గోపి యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయంతో మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆదేశానుసారం నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు మండల నాయకత్వం, కార్యకర్తలు తోడుగా ఉండాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సమర్థవంతంగా పనిచేసే పార్టీ అభివృద్ధి కృషి చేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావును సత్కరించటం తో పాటు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన కన్నెబోయిన గోపి యాదవ్ ఘనంగా సత్కరించారు. అంతకుముందు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ నియామక పత్రాన్ని కన్నెబోయిన గోపి యాదవ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కొండబాల కోటేశ్వరరావు, మత్తేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామాల ఇన్చార్జిలు, వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు ఘన ఏర్పాట్లు చేయాలి.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 14,** భద్రాచలంలో జరిగే గోదావరి పుష్కరాలకు దేశ విదేశాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు గోదావరి స్నానం ఆచరించి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని సౌకర్యవంతంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వసతి గృహంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, సర్పంచ్ పూణెం కృష్ణ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణం, పరిసర ప్రాంతాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, శానిటేషన్, రోడ్లు, విద్యుత్, లైటింగ్, కరకట్ట ప్రాంతాల్లో నర్సరీ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.
ఇంటింటికి సేకరించే తడి, పొడి చెత్తను డంపింగ్



యార్డులకు తరలించి ఎరువులు, గ్యాస్ ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తను రోడ్లపై వేస్తే జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గోదావరి వరద ముంపు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ శాఖ షట్టర్ల మరమ్మతులు, జనరేటర్ల ఏర్పాటు చేపట్టాలని సూచించారు.
దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి సి. నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ధన్యాల వెంకటేశ్వర్లు, జిపి ఈఓ శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ధాన్యం మొక్కజొన్న కొనుగోళ్ల సమస్యల పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం కలెక్టరేట్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కార్యదర్శి దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు, జానిమియా, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, దూసరి గోపాలరావు తదితరులు ఉన్నారు




### గద్వాల్: ముగ్గురు ఐకేపీ ఉద్యోగులపై వేటు...



**సి కె న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి. బోయ కిష్టన్న.** ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఐకేపీ సిబ్బందిపై గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం చర్యలు తీసుకున్నారు. తెలుగోనుపల్లి కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.. విధుల్లో లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీవోఏ అలివేలు, సీసీ రంగన్నను సస్పెండ్ చేశారు. ఏపీఎం దేవానందానికి మెమో జారీ చేశారు. రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు.

### ఓణీల వేడుక లో పాల్గొని చిన్నారులును ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగన్నాధపురం గ్రామానికి చెందిన కేత బోయిన నరేష్ ఒ సౌజన్య దంపుతుల కుమార్తెలు ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. మరియు గ్రామ పెద్దలు
ఈ వేడుకకు. మక్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. వార్డ్ మెంబర్ తోటకూరి హరీష్. గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరరావు. తోటకూరి సైదేశ్వ రావు. తాళ్లూరి రమేష్. తన్నీరు పుల్లయ్య. తాళ్లూరి శ్రీను. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ. మైనార్టీ సెల్ అధ్యక్షుడుంని సైదా. చిర్ర నాగేశ్వరరావు. పొదిల్లా సతీష్. తదితరులు పాల్గొన్నారు.ం

### మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, భాగ్యరాజ్ పుట్టిన రోజు వేడుకలు,



**మే 14 (సీ కే న్యూస్) చేగుంట** : చేగుంట మండలం చందాయిపేట గ్రామనికి. చెందిన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, భాగ్య రాజ్ తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు.
తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న చందాయపేట మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతులు కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది...
ఆ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో వర్థిల్లాలని వేడుకున్నట్టు వారు తెలిపారు...


## సంపాదకీయం

# రూపాయి రోదన!

ప్రపంచంలో యుద్ధం మొదలైంది. మన రూపాయి దెబ్బతింది. సముద్రంలో జలసంధి మూసుకుంది. మన దిగుమతి బిల్లు పేట్రేగింది. విదేశాల్లో చమురు ధర రెట్టింపైంది. మన కరెన్సీ విలువ సగమైంది. ఇది మనం చేసిన తప్పేమీ కాకపోవచ్చు. కానీ మనం మోస్తున్న బలహీనతే మనల్ని దెబ్బతీసిందని చెప్పడానికి సందేహాలు అక్కర్లేదు. ఏడాది కిందట 83 రూపాయలిచ్చి కొన్న డాలర్‌కు -ఇప్పుడు 95 రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. అంతర్జాతీయ తుఫాను వచ్చినప్పుడు తట్టుకోలేని ఆర్థిక వ్యవస్థ బలమైనదెలా అవుతుంది? దిగుమతులపై ఆధారపడటమే అలవాటైనంత కాలం -రూపాయి రోదన తప్పదు, ఆగదు! కొంతకాలంగా భారతీయ రూపాయి అంతర్జాతీయ మార్కెట్లో తీవ్రమైన ఒడుదొడుకులకు గురవుతోంది. ఇది ఆర్థిక నిపుణుల్లో, పెట్టుబడిదారుల్లో, విధాన నిర్ణేతల్లో తీవ్రమైన ఆందోళన రేపుతోంది. గత ఏడాది కాలంలో ఈరోజుతో పోలిస్తే -అమెరికా డాలర్‌తో రూపాయి మారకం రేటు 83.85నుంచి ఏకంగా 95.40కు దిగజారిపోయింది. ఇది యాదృచ్ఛికంగా జరిగిన పతనం కాదు. గడచిన నెలలలో దేశీయ స్థూల ఆర్థికాంశాల్లో రూపాయి ఇంతగా బలహీనపడాల్సిన పెద్ద కారణాలేవీ లేవు. అయినప్పటికీ, ఈ ఏడాది మార్చి-ఏప్రిల్ మధ్య ఆసియాలోనే అత్యంత బలహీనమైన కరెన్సీగా రూపాయి నిలవడం -అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న భారత్‌కు మింగుడు పడని వాస్తవం. దీనికి ప్రధాన కారణం జాతీయం కాదు, అంతర్జాతీయం. అమెరికా విధించిన సుంకాలు, ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం, ముడిచమురు ధరలలో అస్థిరత, విదేశీ మూలధనం ఉపసంహరణ -ఇవన్నీ కలిసి రూపాయిపై ఒకేసారి దాడి చేశాయి. సాధారణంగా భారత వడ్డీ రేట్లు అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేటుకంటే ఎక్కువగా ఉంటాయి. ఇప్పుడు కూడా 0.75 శాతం అధికంగానే ఉన్నాయి. లెక్క ప్రకారం ఇది విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలి. రూపాయికి మద్దతు ఇవ్వాలి. కానీ యుద్ధం తెచ్చిన అనిశ్చితి, చమురు ధరల మంటలు -ఈ లెక్కలన్నీ తలకిందులు చేశాయి. భారతీయ మూలధన మార్కెట్ల నుంచి విదేశీ మదుపరులు పెట్టుబడులు వెనక్కి తీసుకున్నారు. రూపాయలను డాలర్లుగా మార్చుకున్నారు. నిరుడు జులైలోనే రూపాయి విలువ 2.7 శాతం తగ్గింది. ఇరాన్ యుద్ధం ఈ ఏడాది ఫిబ్రవరిలో తీవ్రమైన తర్వాత కేవలం అరవై రోజుల్లోనే రూపాయి మరో 5.35 శాతం పడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే -దేశంలో జరగని సంక్షోభాన్ని, ప్రపంచంలో జరిగిన సంక్షోభం మన ముంగిటకు తెచ్చింది.

ఈ పతనానికి అత్యంత ప్రత్యక్షమైన కారణం -ముడిచమురు. ప్రపంచ ముడిచమురు ఎగుమతుల్లో దాదాపు పాతిక శాతం రవాణా అయ్యే హర్మూజ్ జలసంధికి ఇరాన్ యుద్ధం తీవ్రమైన అంతరాయం కలిగించింది. నిరుడు మే నుంచి డిసెంబరు మధ్య స్థిరంగా పీపా ధర 58-60 డాలర్ల మధ్య ఉన్న ముడిచమురు, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 108 డాలర్లకు ఎగబాకింది. ప్రస్తుతం 85-100 డాలర్ల మధ్య హెచ్చుతగ్గులతో కొనసాగుతోంది. ఈ ధరల విజృంభణ భారతదేశానికి నేరుగా మెడపై కత్తి వంటిది. ఎందుకంటే, మన ముడిచమురు, గ్యాస్ అవసరాల్లో 80 నుంచి 90శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్నాం. 2025-26లో ముడిచమురు దిగుమతుల విలువ 18,000 నుంచి 18,500 కోట్ల డాలర్లకు చేరింది. నిరుడు ఏప్రిల్‌నుంచి డిసెంబరు వరకు తొమ్మిది నెలల్లో అయిన మొత్తం కేవలం 9,070 కోట్ల డాలర్లే. కానీ ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు కేవలం నాలుగు నెలల్లోనే మొత్తం దిగుమతి విలువ అంతే స్థాయికి చేరుకుంది. నెలవారీ చమురు బిల్లు అదనంగా 800-900 కోట్ల డాలర్లు పెరిగిపోయింది. ఈ చెల్లింపుల కోసం మరింత డాలర్లు కొనాల్సి వస్తోంది. పెరిగిన డాలర్ డిమాండ్ నేరుగా రూపాయి విలువపై ఒత్తిడి తెస్తోంది. ఇంధన ధరలు పెరగడంతో దేశంలో వస్తు రవాణా వ్యయాలు పెరిగి, వినియోగదారులపై భారం అధికమైంది. 2025 డిసెంబరులో 1.7 శాతానికి తగ్గి సాంత్వన పొందిన చిల్లర ద్రవ్యోల్బణం, ఈ ఏడాది ఫిబ్రవరి-ఏప్రిల్ మధ్య 3.81 శాతానికి పెరిగింది. వాణిజ్య లోటు కూడా ఈ ఏడాది జనవరిలో 3,468 కోట్ల డాలర్లకు చేరింది. పారిశ్రామిక కార్యకలాపాలు మందగించాయి. మార్చిలో పారిశ్రామిక ఉత్పత్తి అయిదు నెలల కనిష్ఠమైన 4.1 శాతానికి పడిపోయింది. జీడీపీ వృద్ధిరేటు అంచనాను 7.5 శాతంనుంచి 6.3 శాతానికి తగ్గించాల్సి వచ్చింది. అదృష్టవశాత్తూ -అమెరికాకు ఎగుమతులు పెరగడంతో మార్చి నాటికి వాణిజ్య లోటు 2,067 కోట్ల డాలర్లకు తగ్గడం కొంత ఊరటనిచ్చింది. రిజర్వు బ్యాంకు జాగ్రత్తగా జోక్యం చేసుకుంటూ మారకం రేటును స్థిరీకరించే ప్రయత్నం చేసినా, ముడిచమురు ధరలు తెచ్చే ఒత్తిడి మాత్రం కొనసాగుతూనే ఉంది.

ఇక్కడ మనం చదవాల్సిన అసలు పాఠం ఒక్కటే -ఒకే వనరుపై, ఒకే మార్కెట్‌పై అతిగా ఆధారపడటం దేశ ఆర్థిక వ్యవస్థను ఎంత దుర్బలంగా మారుస్తుందో, ఈ సంక్షోభం నిరూపించింది. చమురేతర విదేశీ వాణిజ్యం, వడ్డీ రేట్లు -ఇవి భారత్‌కు అనుకూలంగానే ఉన్నాయి. కానీ ముడిచమురు దిగుమతులపై మితిమీరిన ఆధారపాటు ఒక్కటే ఈ అన్ని అనుకూలతలను నీరుగార్చగలిగింది. ప్రపంచంలో ఒక యుద్ధం మొదలైంది. ఒక జలసంధి దిగ్బంధమైంది. మన రూపాయి దెబ్బతింది. ఇది మన సార్వభౌమ ఆర్థిక దుర్బలత్వానికి నిదర్శనం. ఈ దుర్బలత్వాన్ని అధిగమించడానికి.. దీర్ఘకాలిక దృష్టితో రూపొందించుకున్న వ్యూహమే అవసరం. మొదటిగా, దేశీయ నవీకరణ యోగ్య ఇంధన వనరులను -సౌర, పవన, హైడ్రోజన్ భారీ స్థాయిలో అభివృద్ధి చేసి, ముడిచమురు దిగుమతి భారాన్ని క్రమంగా తగ్గించుకోవాలి. రెండవది, ఎగుమతి సామర్థ్యాన్ని విస్తరించి, వైవిధ్యభరితమైన అంతర్జాతీయ మార్కెట్లలో మన సరుకులు చేరేలా చూసుకోవాలి. మూడవది, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మాత్రమే కాదు.. దీర్ఘకాలిక స్వభావంగల మూలధన ప్రవాహాలను స్థిరంగా ఆకర్షించే విశ్వసనీయమైన వాతావరణం ఏర్పరచుకోవాలి. రూపాయిని అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపు పొందించాలన్న లక్ష్యం కేవలం ఆకాంక్ష మాత్రమే కాకూడదు. అది క్రమపద్ధతిలో సాధించే వ్యూహంగా మారాలి. పెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పుకోవడం కాదు.. బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబడటమే లక్ష్యంగా ఉండాలి. ముడిచమురు ఒడిదుడుకులకు చలించిపోని స్వావలంబనే నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం. అది సాధించినప్పుడే -రూపాయి కేవలం మారకం రేట్ల వార్తలో కాదు, ప్రపంచ వేదికపై గర్వంగా నిలబడుతుంది!



# మీ అలవాట్లే.. మీ శత్రువులు!

ఉదయాన్నే లేచి వ్యాయామం చేస్తున్నారు. సలాడ్ తింటున్నారు. వాటర్ బాటిల్ మోస్తున్నారు. అయినా ఒంట్లో నలత తప్పట్లేదు కదా? అందుకు కారణం మీరు చేసే ఆ ఆరు అలవాట్లే. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్‌లో చదివిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి మన గురించి.. మనం తెలీకుండానే అనుసరించే కొన్ని చెత్త అలవాట్ల గురించి ఎడ్యుకేట్ చేస్తున్నారు.

వంగి కూర్చోవడం..

ఆఫీస్‌లో కూర్చుని పని చేసేటప్పుడు మీరు కూర్చున్న భంగిమ చూస్తే -ప్రశ్నార్థక చిహ్నం సిగ్గుపడుతుంది. గంటల తరబడి వంగి కూర్చోవడం వల్ల వెన్ను, మెడ మీమీద తిరుగుబాటు చేస్తాయి. కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక వెన్నునొప్పి.. మనకో బకరా దొరికాడని వెంటబడతాయి. కాబట్టి కుర్చీలో కూర్చోండి. కూర్చునే భంగిమమీద కాస్త ఫోకస్డ్‌గా ఉండండి. -మీ వెన్నుపూస కృతజ్ఞంగా ఉంటుంది!

మూత్రం ఆపుకోవడం..

"మీటింగ్ అయిపోగానే వెళ్తా" అని రెండు గంటలు ఆపుకుంటున్నారా? మీ మూత్రాశయం బ్యాక్టీరియాకు ఫ్రీ హోటల్ ఇస్తున్నట్టే లెక్క. యూటీఐ వచ్చాక మీటింగ్‌కి వెళ్లగలరా? 50-60 శాతం మహిళలు ఈ సమస్య ఎదుర్కొంటున్నారని నిపుణులు చెప్తున్నారు. మీటింగ్‌కంటే మీ మూత్రాశయం ముఖ్యం. ఆ విషయంలో పనికిరాని సిగ్గులకు పోయి పొట్ట నొక్కుకుంటే.. తరువాత మూత్రాశయం డ్యామేజ్ కావడం ఖాయమని హెచ్చరిస్తున్నారు డాక్టర్.

టాయిలెట్‌లో టైంపాస్..

టాయిలెట్‌ను రీడింగ్ రూమ్‌గా మార్చుకునే వాళ్లలో మనలో చాలామంది? ఫోన్ పట్టుకుని గంట కూర్చుంటే -మలద్వారం వద్ద వెయిన్స్‌పై ఒత్తిడి పడి పైల్స్ వస్తుంది. అప్పుడు కూర్చోవడమే కష్టమవుతుంది. రీల్స్ వేరేచోట చూసుకోండి. -టాయిలెట్‌లో పని అయ్యాక వెంటనే బయటకు వచ్చేయండి. టాయిలెట్ ఏమీ టైంపాస్ చేసే లివింగ్ రూం కాదు!

హడావుడిగా తినడం..

పది నిమిషాల్లో భోజనం ముగించడం స్పీడ్ రికార్డుల వరకూ బాగానే ఉంటుంది, కాని జీర్ణకోశానికి అదే పెద్ద ఉరి శిక్ష. అంతవేగంగా తింటే మెదడుకు "చాలు" అన్న సిగ్నల్ అందేలోపే కడుపు నిండిపోతుంది. గ్యాస్, ఉబ్బరం, అతిగా తినడం తప్పవు. భోజనానికి కనీసం ఇరవై నిమిషాలు కేటాయించండి. -మీ జీర్ణవ్యవస్థ మీకు జీవితాంతం కృతజ్ఞత చూపిస్తుంది.

మాటిమాటికీ ముఖం తాకడం..

మీ చేయి రోజంతా కీబోర్డ్, తలుపు పట్టీలు, డబ్బులు, లిఫ్ట్ బటన్లు తాకుతుంది. ఆ చేత్తోనే ముఖం తాకుతున్నారు. -అంటే వందలాది బ్యాక్టీరియా, వైరస్‌లకు నేరుగా ఆహ్వానం పలుకుతున్నట్టే. మొటిమలు, చర్మ ఇన్ఫెక్షన్లు వస్తాయి. చేతులు కడుక్కోండి. -ముఖాన్ని తాకే ముందు రెండుసార్లు ఆలోచించండి.

వేడి నీళ్ల స్నానం..

రాత్రి వేడి నీళ్లతో స్నానం చేయడం హాయిగా అనిపించొచ్చు. -కానీ రోజూ అలా చేస్తే చర్మంపై సహజంగా ఉండే నూనెలు పోతాయి. చర్మం పొడిబారి, దురద, అలర్జీలు వస్తాయి. గోరువెచ్చని నీళ్లు వాడండి -చర్మం మీతో గొడవపడదు! చిన్న చిన్న అలవాట్లే పెద్ద తేడా చేస్తాయి -మంచికైనా, చెడుకైనా!

# ఈసారి ఎవరిది పైచేయి..!?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన -దాదాపు పదేళ్ల తర్వాత ఒక అమెరికా అధ్యక్షుడు చైనా గడ్డపై అడుగు పెట్టడమే. ప్రపంచంలోని రెండు అగ్ర ఆర్థిక శక్తుల మధ్య నడుస్తున్న టారిఫ్ యుద్ధానికి ఒక కీలక మలుపుగా ఈ ఘట్టాన్ని చూడాలి. ఈ నేపథ్యంలో ప్రపంచం మస్తిష్కంలో ఒకే ప్రశ్న మెదులుతోంది -చర్చల బల్ల దగ్గర ఈసారి పైచేయి ట్రంప్‌దా? షీ జిన్‌పింగ్‌దా? అని.

యుద్ధం ఎలా మొదలైంది?

'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదంతో 2016లో అధికారంలోకి వచ్చిన ట్రంప్, 2018లోనే 250 బిలియన్ డాలర్ల విలువైన చైనా దిగుమతులపై సుంకాలు విధించారు. ఆ క్షణమే వాణిజ్య యుద్ధానికి తెర లేచిందని నిపుణులు చెప్తారు. జార్జ్‌టౌన్ వర్శిటీ పరిశోధకురాలు నింగ్ లెంగ్ అన్నట్టు.. ట్రంప్ ఇంత దూకుడుగా వస్తారని చైనా ఊహించలేదు. అప్పట్లో చైనా వాణిజ్యపరంగా అమెరికాపై ఎక్కువగా ఆధారపడి ఉంది. అమెరికన్ కొనుగోలుదారులే చైనా కార్మికులకు జీవనాధారం. ట్రంప్ రెండో పదవీకాలంలో పరిస్థితి మరింత వేడెక్కింది. ఫెంటానిల్ అక్రమ రవాణా ఆరోపణతో మొదలుపెట్టి, దశలవారీగా సుంకాలు పెంచుకుంటూ వెళ్లారు. చివరకు రెండు దేశాలు ఒకదానిపై ఒకటి 100 శాతానికి పైగా సుంకాలు విధించుకున్నాయి. చైనా గిడ్డంగుల్లో సరుకులు పేరుకుపోయాయి. అమెరికన్ కంపెనీలు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలు వెతుక్కోసాగాయి.

**అమెరికా చేతిలో ఏముంది?**

ట్రంప్ దగ్గర అసలు బలం -అమెరికా మార్కెట్. ప్రపంచంలో అమెరికా వినియోగదారుల మార్కెట్‌కు సాటి మరొకటి లేదు. "చైనాకు అమెరికా మార్కెట్ అవసరం. వినియోగదారుల మార్కెట్ విషయంలో అమెరికా అంత పెద్ద దేశం మరొకటి లేదు" అని హాంకాంగ్ యూనివర్సిటీ ఆర్థికవేత్త టెంగ్ హెయివాయి స్పష్టంగా చెప్పారు. ఒక్క అమెరికా మార్కెట్ మాత్రమే కాదు -ట్రంప్ వెంట ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హ్వాంగ్, యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎలాన్ మస్క్, బ్లాక్‌రాక్ సీఈవో ల్యారీ ఫింక్‌వంటి అమెరికా కార్పొరేట్ దిగ్గజాలు కూడా బీజింగ్ వెళ్లారు. ఇది చైనాకు పెట్టుబడులు, సాంకేతికత, భాగస్వామ్యం అందించే సామర్థ్యం ట్రంప్ చేతిలో ఉందని చాటే సంకేతం.

అలాగే, గతేడాది అక్టోబర్‌లో దక్షిణ కొరియాలో జరిగిన సమావేశంలో కూడా ట్రంప్ కొన్ని విజయాలు సాధించారు. చైనా ఎగుమతి నియంత్రణలను నిలిపివేయించడం, అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులు చైనా కొనుగోలు చేయడానికి అంగీకరించడం -ఇవి ట్రంప్ ఖాతాలో వేసుకున్న విజయాలు. తన ప్రధాన ఓటర్ బేస్ అయిన రైతులకు ఊరట కల్పించడంలో అది కొంతమేరకు సఫలమైంది.

కానీ ఈ పర్యటనలో చైనా కేవలం బలహీన పక్షం కాదు -దాని దగ్గరా బలమైన పేకలున్నాయి. అత్యంత కీలకమైనది రేర్‌ఎర్త్ ఖనిజాలు. స్మార్ట్‌ఫోన్‌ల నుంచి యుద్ధ విమానాల వరకు అన్నింటి తయారీకి అవసరమైన ఈ అరుదైన ఖనిజాల సరఫరాలో చైనాకు ప్రపంచవ్యాప్తంగా దాదాపు గుత్తాధిపత్యం ఉంది. ట్రంప్ సుంకాల యుద్ధం ముమ్మరంగా సాగుతున్నప్పుడు కూడా, ఈ రేర్‌ఎర్త్ అస్త్రాన్ని చైనా ప్రయోగిస్తే అమెరికా ప్రధాన పరిశ్రమలే కుప్పకూలతాయని ట్రంప్ లెక్కగట్టారు. అందుకే చర్చలకు సిద్ధపడ్డారు. రెండోది -చైనా ఎగుమతులు ఆగిపోలేదు. వేరే దిక్కు తిరిగాయి. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న తర్వాత చైనా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో కొత్త వ్యాపార సంబంధాలు అభివృద్ధి చేసుకుంది. ఫలితంగా చైనా ఎగుమతులు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. అమెరికా మార్కెట్ కోల్పోయినా మరింత వేగంగా ప్రత్యామ్నాయాలు వెతుక్కోగలిగే స్థాయిలో చైనా ఇప్పుడుంది. మూడోది -సాంకేతిక స్వావలంబన దిశగా చైనా వేగంగా అడుగులు వేస్తోంది. అమెరికా ఎన్విడియావంటి కంపెనీల చిప్‌లపై ఆంక్షలు విధించినా, చైనా తన సొంత అత్యాధునిక చిప్‌లు అభివృద్ధికి భారీగా పెట్టుబడులు పెడుతోంది. రోబోటిక్స్ రంగంలోనూ బీజింగ్ వేగంగా దూసుకుపోతోంది.

నాలుగోది -ఇరాన్ యుద్ధం. ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధం చమురు సరఫరా గొలుసులపై తీవ్ర ఒత్తిడి తెస్తోంది. కానీ చైనా దగ్గర విస్తారమైన చమురు నిల్వలున్నాయి. రష్యానుంచి ముడి చమురు దిగుమతి అవుతోంది. ఇరాన్‌కు అతిపెద్ద కొనుగోలుదారుగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయ వనరులు కూడా అందుబాటులో ఉన్నాయి. పాలసీ విశ్లేషకుడు లయల్ మోరిస్ అభిప్రాయం ప్రకారం, యుద్ధ ప్రభావాలను చైనా ఇప్పటిదాకా పొరుగు దేశాలకంటే మెరుగ్గా తట్టుకుంటోంది.

**ట్రంప్ బలహీనతలేంటి?**


ఈ పర్యటన సరిగ్గా జరుగుతున్న సమయంలోనే అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్ ప్రకటించిన "లిబరేషన్ డే టారిఫ్"ను రద్దు చేసింది. ఒక అమెరికా ట్రేడ్ కోర్టు కొత్త గ్లోబల్ టారిఫ్‌లు చట్టసమ్మతం కాదని కూడా తీర్పు ఇచ్చింది. దీంతో ట్రంప్ సుంకాల ఆయుధం చేతిలోనే పేలే ప్రమాదం ఏర్పడింది. దేశీయ రాజకీయపరంగా కూడా ట్రంప్‌నకు ఒత్తిడి ఉంది. చైనా ప్రతీకారంగా అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులపై విధించిన సుంకాలు ట్రంప్ ఓటర్ బేస్ అయిన రైతు వర్గాన్ని నేరుగా దెబ్బతీశాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి నెలకొని ఉన్న నేపథ్యంలో, చైనాతో త్వరగా ఒప్పందం కుదుర్చుకోవాలన్న ఒత్తిడి ట్రంప్‌పై స్పష్టంగా ఉంది.

**చైనా బలహీనతలేంటి?**

చైనా కూడా ఒత్తిళ్లు ఎదుర్కొంటోంది -అవి లోపల నుంచే. మందగించిన దేశీయ వినియోగం, పెరుగుతున్న నిరుద్యోగం, నేటికీ తేలుకుట్టినట్టు వేధిస్తున్న రియల్ ఎస్టేట్ సంక్షోభం -ఇవి చైనా ఆర్థిక వ్యవస్థను నిరంతరం పీడిస్తున్న సమస్యలు. తయారీ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టడంతో, విదేశీ మార్కెట్లలో అమ్ముకోవడం తప్ప చైనా వ్యాపారులకు ప్రత్యామ్నాయం లేదు. అమెరికా మార్కెట్ కోల్పోవడం చైనాకు ఆర్థికంగా భరించడం కష్టమే.

**అసలు ఈసారి పైచేయి ఎవరిది?**

నిష్పక్షపాతంగా -రెండు దేశాలూ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. రెండు దేశాలకూ పరిష్కారం అవసరం. స్వల్పకాలిక పరిప్రేక్ష్యంలో చూస్తే -ట్రంప్ దగ్గర బేరసారాల పేకలు బలహీనపడ్డాయి. దేశీయ రాజకీయ ఒత్తిడి ఒప్పందం కుదుర్చుకోవాలన్న ఆతృతను పెంచుతోంది. దీర్ఘకాలిక పరిప్రేక్ష్యంలో చూస్తే -చైనా తన ముందుచూపుతో బలంగా నిలబడింది. రేర్‌ఎర్త్ గుత్తాధిపత్యం, ప్రత్యామ్నాయ మార్కెట్ల అభివృద్ధి, సాంకేతిక స్వావలంబన -చైనాకు మెరుగైన బేరసారాలు. ఎన్ని లెక్కలేసినా -ఈ పర్యటన ముగింపులో పూర్తి పరిష్కారం వస్తుందని గట్టిగా చెప్పలేం. కానీ మరో తాత్కాలిక కాల్పుల విరమణ, వ్యాపార మార్గాలు తెరచుకోవడం జరగవచ్చు. అదే జరిగినా -ట్రంప్ దానిని విజయంగా చెప్పుకుంటారు. షీ జిన్‌పింగ్ దానిని సమతుల్య ఒప్పందంగా ప్రదర్శిస్తారు. ఎందుకంటే ఇది కేవలం వాణిజ్యం మాత్రమే కాదు -రెండు అగ్ర శక్తుల మధ్య జరిగే అతిపెద్ద చదరంగం.!



పుస్తకాలు చదువుతూనే ఉండాలి. అనుభవజ్ఞుల మాటలు వింటూనే ఉండాలి. ప్రతి వైఫల్యంలో పాఠం వెతుకుతూనే ఉండాలి. ఇవన్నీ ఒకెత్తు.. నేర్చుకున్నది జీవితంలో అన్వయించుకోవడం మరో ఎత్తు. ఎంత చదివినా.. ఎంత విన్నా.. ఆచరణలో పెట్టనంతవరకూ విజ్ఞానం నిద్రపోతూనే ఉంటుంది. జ్ఞానాన్ని కార్యంలోకి దింపిన క్షణమే అది నిజమైన శక్తిగా మారుతుంది. బీజం నేలలో పడితేనే చెట్టవుతుంది.. జ్ఞానం జీవితంలో దిగితేనే ఫలిస్తుంది. చదివింది చేతల్లో కనిపించిన రోజే -మనిషి నిజంగా చదువుకున్నట్టు లెక్క.

-మహాదేవ


**వింతల్లో వింతలు**

## దారివ్వండి..!



ట్రాన్స్‌ఫార్మర్స్ సినిమా చూసి "అబ్బో, ఇలాంటిది నిజంగా వస్తే ఎంత బావుంటుంది!" అని కలలు కన్నవారికి -శుభవార్త. చైనాకు చెందిన రోబోటిక్స్ దిగ్గజం యూనీట్రీ సంస్థ ప్రపంచంలోనే తొలిసారిగా 'మనిషి ఎక్కి నడిపే' రోబో మెకాను తయారు చేసింది. పేరు -జీడీ01. వినగానే భయమేస్తోంది కదా? అది అలాంటిదే. ఇది కేవలం ప్రదర్శన కోసం తయారు చేసిన నమూనా కాదు -నేరుగా కొనుక్కోవచ్చు. ధర మాత్రం.. కొంచెం గుండె గట్టి చేసుకుని వినాలి. -6,50,000 అమెరికా డాలర్లు! అంటే భారతీయ రూపాయల్లో దాదాపు ఆరు కోట్లు. కారు కావాలా, రోబో కావాలా అని అడిగితే -ఇది కారుగా కూడా మారిపోతుంది! అవును, ఈ మెకా రెండు రూపాల్లో పరిగెత్తగలదు -రోబో రూపంలో నడవడం, వాహన రూపంలో దూసుకెళ్లడం. లోపల కూర్చుని నడపవచ్చు.

ఇక పక్కింటి అన్న స్కూటర్ కొన్నాడని అసూయపడ్డ రోజులు పోయాయి. ఇకపై "మా ఇంట్లో ట్రాన్స్‌ఫార్మర్ ఉంది" అని చెప్పుకోవచ్చు -డబ్బుంటే!




## రామ్ పోతినేని మళ్ళీ వైల్డ్ మోడ్‌లోకి!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మళ్ళీ తన మాస్ అవతారంలో తెరపై కనిపించబోతున్నాడు. ఇస్మార్ట్ శంకర్, రెడ్‌వంటి చిత్రాలతో మాస్ ఫ్యాన్‌బేస్ సంపాదించుకున్న రామ్ –తాజాగా రక్తసిక్తమైన మైక్‌తో కూడిన క్రేజీ ప్రీ లుక్ పోస్టర్‌తో అభిమానులను థ్రిల్‌కు గురి చేశాడు. నేడు రామ్ పుట్టినరోజు సందర్భంగా మే 15 ఉదయం 10:08కి బిగ్ అప్‌డేట్ రివీల్ కానుంది. రామ్ ఈ చిత్రానికి కథ రాసుకున్నాడని, దర్శకత్వం కూడా తానే వహించే అవకాశం ఉందని సినీవర్గాల్లో హాట్ టాక్. అన్నీ నేడే క్లారిటీ అవుతాయి. అభిమానులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు!

## ఓటీటీకి 'తిమ్మరాజుపల్లి టీవీ'

బాక్సాఫీస్ దగ్గర డీసెంట్ టాక్ తెచ్చుకున్న రూరల్ ఎంటర్‌టైనర్ 'తిమ్మరాజుపల్లి టీవీ' ఇప్పుడు ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. కిరణ్ అబ్బవరం నిర్మాతగా, వి మునిరాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో దాదాపు 50మంది కొత్త కళాకారులు వెండితెరపై అరంగేట్రం చేశారు. ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లు మే 14నుంచే చూడగలిగారు. మిగతా సబ్‌స్క్రైబర్లకు మే 15 అర్ధరాత్రినుంచి అందుబాటులోకి వచ్చింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథ –వైవిధ్యమైన కంటెంట్ కోసం వెతికే ప్రేక్షకులకు ఈ వారాంతం మంచి ఎంపిక!



హాట్ స్టార్!



ప్రగ్యా నయన్ సిన్హా




## 'దూరదర్శని' -90ల తరానికినచ్చే లవ్ స్టోరీ!

సువిక్షిత్, గీతికా రతన్ జంటగా నటించిన ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్ 'దూరదర్శని -కలిపింది ఇద్దరిని' మే 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కార్తికేయ కొమ్మి దర్శకత్వంలో, వారాహ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం నిజజీవిత సంఘటనల ఆధారంగా తయారైంది. ప్రీ-రిలీజ్ వేడుకలో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ –"ఈ సినిమా ప్రేక్షకులకు 'సమీపదర్శని'గా మారాలి!" అని ఆకాంక్షించారు. అసభ్యత లేని క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం -90వ దశకంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ నాస్టాల్జియా ఫీలింగ్ ఇస్తుందని అందరూ నమ్మకంగా చెప్తున్నారు.

## సాయి పల్లవికి రామాయణలో షాక్

బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ అవుతుందని అందరూ ఆశపడుతున్న 'రామాయణ' చిత్రంలో సీత పాత్ర పోషిస్తున్న సాయి పల్లవికి ఊహించని పరిస్థితి ఎదురైంది. ఇటీవల 'ఏక్ దిన్' సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఆమె నటనకు మంచి మార్కులు పడినా, హిందీ డబ్బింగ్‌కు నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. దక్షిణాది యాస హిందీ ఉచ్చారణలో ఎక్కువగా వినిపించడంతో –పౌరాణిక చిత్రానికి సరిపోదని భావించిన మేకర్స్, 'రామాయణ'లో ఆమె పాత్రకు వేరే వ్యక్తితో డబ్బింగ్ చెప్పించాలని ఆలోచిస్తున్నారు. తన పాత్రలకు తానే డబ్బింగ్ చెప్పే సాయిపల్లవికి ఇది నిజంగా షాకింగ్ పరిణామమే!






## ఔను, టబు చెప్పింది నిజమే

బాలీవుడ్ సీనియర్ నటి టబు సినీ పరిశ్రమలో హీరోయిన్ల వయసుపై జరిగే అనవసర చర్చలపై నిప్పులు చెరిగింది. "వయసు పెరగడం మీకు తెలుసు -కానీ దాన్ని మీకే చూపించాలని ఇతరులు ఇంట్లో అద్దం లేనట్టు వచ్చి మీకు చూపిస్తారు" అని సూటిగా చెప్పింది. మహిళలు సాధిస్తున్న విజయాలను చూసే కళ్లు తక్కువ -వయసు లెక్కపెట్టే వాళ్లు ఎక్కువని అభిప్రాయపడింది. సినిమాలు తిరస్కరించే విషయంలోనూ టబు నిజాయతీ ఆమె స్వభావం. "స్క్రిప్ట్ నచ్చకపోతే నచ్చలేదని చెప్పేస్తా -డేట్స్ లేవని అబద్ధం చెప్పను" అని స్పష్టంగా మాట్లాడింది. ప్రస్తుతం ఆమె నటించిన 'భూత్ బంగ్లా' మంచి టాక్ తెచ్చుకుంటోంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ తీస్తున్న 'స్లమ్ డాగ్'లో, నాగార్జున 100వ చిత్రంలోనూ టబు కీలక పాత్రల్లో కనిపించనుంది.



## రష్మికను.. 'మైసా' మార్చేసింది!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన జీవితంలో అతిపెద్ద భయాన్ని అధిగమించినట్టు చెప్పింది. ఎత్తులంటే చాలా భయపడే రష్మిక –'మైసా' షూటింగ్ కోసం కొచ్చి అడవుల్లో గడిపిన రోజులు తనను పూర్తిగా మార్చేశాయని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ట్రెక్కింగ్, జలపాతాలు, వర్షాలు, యాక్షన్ ట్రైనింగ్ –అన్నీ సవాళ్లే. అయినా ఒక్కో అడుగు ముందుకు వేసినట్టు పేర్కొంది. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం కోసం డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తునుంచి దూకిందని దర్శకుడు ముందే వెల్లడించారు. గాయాలైనా, నొప్పైనా విరామం తీసుకోకుండా సెట్‌పై ఉండటం –రష్మిక ప్రొఫెషనలిజానికి నిదర్శనం. పళం పూరీల ప్రేమనుంచి ఎత్తుల భయాన్ని జయించడం వరకు –కొచ్చి అనుభవాలు తనకు కొత్త శక్తిని ఇచ్చాయని చెప్తోంది రష్మిక.

విరోష్ జోడీ గ్లోబల్ రికార్డుల వర్షం కురిపిస్తోంది

ఒకవైపు రష్మిక పోస్ట్ వైరల్ అవుతుండగా –భర్త విజయ్ దేవరకొండతో కలిసి చేసిన వాణిజ్య ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇన్‌స్టాలో ఏకంగా 9.1 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి ప్రపంచంలో అత్యధిక లైక్స్‌పొందిన రెండో ప్రకటనగా నిలిచింది. అంతకుముందు ఈ జాబితాలో మొదటి స్థానంలో కూడా ఇదే జోడీ ఉంది. వారి మరో యాడ్ 11.5 మిలియన్ల లైక్స్, 104 మిలియన్ల వ్యూస్‌తో గ్లోబల్ టాప్‌లో వెలిగిపోతోంది. టాప్ రెండు స్థానాలూ విరోష్ జోడీవే అంటే అభిమానుల క్రేజ్ అర్థమవుతోంది. ప్రస్తుతం వీరిద్దరూ 'రణబాలి' చిత్రంలో కలిసి నటిస్తున్నారు. ఆ సినిమాపై ఎంత అంచనాలు పెట్టుకున్నారో అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు

